

అన్నపూర్ణాదేవీగా దర్శనమిచ్చిన జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి


అఖిలాండేశ్వరిదేవి ఆలయంలో భ్రమరాంబ అమ్మవారు


ఫిలింనగర్ గౌతంనగర్‌లో అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్


ఎర్రగడ్డ జనప్రియ మెట్రోపాలిస్ క్లాసిక్ హోమ్స్‌లో పూజలు చేస్తున్న మహిళలు రాధిక, పద్మ, రేణుక, స్వప్న, సౌమ్య, గంగ, నిర్వాహకులు అనిల్, సంతోష్, కృష్ణ, అఖిల్, నాగిరెడ్డి

నయనానందకరం.. అమ్మవారి రూపం


బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో అన్నపూర్ణాదేవీగా అలంకృతురాలైన అమ్మవారు


అమీర్‌పేట హనుమాన్ ఆలయంలో కూరగాయలతో అన్నపూర్ణాదేవీగా అలంకృతురాలైన శ్రీ రాజరాజేశ్వరీదేవి


ఎస్సీఆర్ హిల్స్ బ్రహ్మశంకర్ నగర్‌లోని శ్రీ పెద్దమ్మతల్లి యూత్ అసోసియేషన్ తరఫున ఎస్ఎస్‌యూబి రాష్ట్ర అధ్యక్షుడు యడవల్లి వెంకటస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో పూజలు చేసిన రాజ్యసభసభ్యుడు ఎం.అనిల్ కుమార్ యాదవ్, నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బి.భవానీశంకర్, సికింద్రాబాద్ జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఎం.డి.మోసిన్ ఖురేషి


అమీర్‌పేట కనకదుర్గ ఆలయంలో శ్రీ అన్నపూర్ణాదేవీగా అలంకృతురాలైన కనక దుర్గ అమ్మవారు


శ్రీ గాయత్రీదేవి అలంకరణలో శ్రీ కట్టమైసమ్మ మహాలక్ష్మి అమ్మవారు

బంజారాహిల్స్/అమీర్‌పేట/బేగంపేట/బోరబండ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం తెల్లవారుజామున జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక అభిషేకం నిర్వహించిన అనంతరం అన్నపూర్ణాదేవీగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. కుంకుమార్చనలో మహిళలు పాల్గొన్నారు. శ్రీనగర్‌కాలనీ వేంకటేశ్వరస్వామి భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో అమ్మవారిని అఖిలాండేశ్వరీగా అలంకరణ చేశారు.

పెద్ద శేషవాహనంపై ఊరేగిన శ్రీవారు



పెద్ద శేషవాహనంపై ఊరేగుతున్న శ్రీవారు

బంజారాహిల్స్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): శ్రీనగర్‌కాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా మొదలయ్యాయి. గురువారం స్వామి వారికి సుప్రభాత సేవ, భగవతారాధన, ప్రాబోధకి, గరుడ పట వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పెద్ద శేషవాహన సేవ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్‌శర్మ, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అర్జున్‌యాదవ్, సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి, అర్చకులు శశిశర్మ, శేషశర్మ పాల్గొన్నారు.

గుండె సమస్యలపై కేర్ ఆస్పత్రి అవగాహన చిత్రం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): గుండె సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి 'దిల్ తో బచ్చా హై హర్‌దిన్ నయా కహానీ లిఖ్తా హై' అనే శీర్షికతో తీసిన చిత్రాన్ని కేర్ ఆస్పత్రి గురువారం విడుదల చేసింది. గుండె ఆరోగ్యం అంటే ఏమిటి, దాన్ని ఎలా సంరక్షించుకోవాలి అనేది కొత్త కోణంలో చూపిస్తూ ఈ చిత్రం ప్రజల చెంతకు చేరవయ్యే విధంగా రూపొందించినట్లు చెప్పారు. ఈ అవగాహన చిత్రం కేర్ ఆస్పత్రి అధికారిక యూట్యూబ్ ఛానెల్‌తో పాటు సోషల్ మీడియా పేజీల్లో ప్రీమియర్‌గా ప్రసారం కానున్నట్లు చీఫ్ సేల్స్ మార్కెటింగ్ ఆఫీసర్ శలభ్ డాంగ్ వివరించారు. 29న ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా కేర్ ఆస్పత్రి విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతోందని, వాకథాన్‌లు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

నిమ్స్‌లో గౌతమబుద్ధుడి విగ్రహం

స్పెషాలిటీ బ్లాక్ ఎదురుగా బుద్ధుడి విగ్రహం, స్వాగత చిహ్నం

నిమ్స్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): శాంతికి మారుపేరు గౌతమబుద్ధుడి విగ్రహం నిమ్స్ ఆస్పత్రి ప్రాంగణంలోని స్పెషాలిటీ బ్లాక్ ఎదురుగా కొలువుదీరింది. సుందరీకరణలో భాగంగా నిమ్స్ యాజమాన్యం ఆస్పత్రి ఆవరణలో పూల మొక్కలు, వివిధ రకాల ఆకృతులతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. దానిలో భాగంగా గురువారం అర్ధరాత్రి బుద్ధుడి ప్రతిమతోపాటు ఎంట్రన్స్‌లో స్వాగత చిహ్నాన్ని ఏర్పాటు చేశారు.


సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మహిళా జర్నలిస్టులు, క్లబ్ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడుతున్న తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్‌పర్సన్ వెన్నెల గద్దర్


రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయం ఆవరణలో మహిళా ఉద్యోగులు, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు, చిన్నారులతో కలిసి బతుకమ్మ ఆడుతున్న మంత్రి సీతక్క


జెక్ కాలనీలో ఈనెల 29న జరిగే బతుకమ్మ ఉత్సవాలకు మంత్రి కొండా సురేఖను ఆహ్వానిస్తున్న కాలనీ బతుకమ్మ ఉత్సవ కమిటీ ప్రతినిధులతో కాలనీ అధ్యక్షుడు మల్లు ప్రసాద్


జీహెచ్ఎంసీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో బహుమతులు అందజేస్తున్న మేయర్ విజయలక్ష్మి


సనత్‌నగర్‌లోని జెక్‌కాలనీలో జరిగిన బతుకమ్మ ఉత్సవంలో పాల్గొన్న బతుకమ్మ కమిటీ అధ్యక్షుడు ప్రభ, కార్యదర్శి అన్నపూర్ణతోపాటు పలువురు మహిళలు


బతుకమ్మలకు పూజ చేస్తున్న కార్పొరేటర్ విజయారెడ్డితో మహిళలు


న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి


న్యాయదీక్షలో అభివాదం చేస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య, మాజీ ఎంపీ హనుమంతరావు, జస్టిస్ చంద్రకుమార్ , న్యాయవాదులు

కవాడిగూడ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, న్యాయవాదులకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను వెంటనే అందజేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో తెలంగాణ జూనియర్ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ ఆధ్వర్యంలో న్యాయదీక్ష నిర్వహించారు. రాజ్యసభసభ్యుడు ఆర్ కృష్ణయ్య, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, జస్టిస్ చంద్రకుమార్‌లు హాజరై దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులకు ప్రతినెలా 15వేల స్టైఫండ్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హనుమంతరావు హామీఇచ్చారు. అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వం స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నాయకులు వేముల రామకృష్ణ, బీసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, న్యాయవాదులు తులసి రామ్, గిరీష్, శ్యామ్, సూర్య, సురేష్‌కుమార్, మహేంద్, నరేష్, నవీన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టీఓ చలాన్ పేరుతో ఏపీకే లింక్‌లు..


● ఇద్దరి నుంచి రూ.6.08 లక్షలు కాజేత



ఆర్‌టీఓ చలాన్ పేరుతో వచ్చిన సందేశం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మీ వాహనంపై పెండింగ్ చలాన్లు ఉన్నాయని.. వెంటనే చెల్లించాలంటూ ఆర్‌టీఓ చలాన్ పేరుతో ఏపీకే లింక్‌లు పంపిన సైబర్ నేరగాళ్లు ఇద్దరు నగరవాసుల నుంచి రూ.6.08 లక్షలు కాజేశారు. బేగంబజార్‌కు చెందిన వ్యక్తి(50)కి వాట్సాప్ ద్వారా సైబర్ నేరగాళ్లు సందేశం పంపారు. మీ వాహనంపై పెండింగ్ చలాన్లు ఉన్నాయని, వెంటనే చెల్లించేందుకు దిగువ ఇచ్చిన ఆర్‌టీఓ చలాన్ ఏపీకే లింక్‌ను క్లిక్ చేయాలని సూచించారు. ఇది నిజమని నమ్మిన బాధితుడు లింక్ తెరవగా... ఫోన్‌ను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు అతడి ఖాతా నుంచి రూ. 5.08 లక్షలు వేరే ఖాతాలకు బదిలీ చేసుకున్నారు. మరో సంఘటనలో గడ్డిఅన్నారం ప్రాంతానికి చెందిన వ్యక్తి (43)కి పెండింగ్ చలాన్లు చెల్లించాలని, సైబర్ నేరగాళ్లు ఏపీకే లింక్‌ను పంపారు. లింక్ తెరిచిన తర్వాత ఫోన్‌ను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు అతడి ఖాతా నుంచి రూ.లక్ష వేర్వేరు ఖాతాలకు బదిలీ చేసుకున్నారు. పెండింగ్ చలాన్లు, కరెంట్ బిల్లులు చెల్లించాలంటూ సైబర్ నేరగాళ్లు పంపుతున్న ఏపీకే ఫైల్స్‌ను తెరవవద్దని సైబర్ క్రైం అధికారులు సూచిస్తున్నారు.

ది క్రానికల్స్ ఆఫ్ చేంజ్ : 75 సుప్రీంకోర్టు జడ్జిమెంట్స్ పుస్తకావిష్కరణ



ది క్రానికల్స్ ఆఫ్ చేంజ్ : 75 సుప్రీం కోర్టు జడ్జిమెంట్స్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నరేష్‌రెడ్డి దుబ్బుడు

పంజాగుట్ట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): భారత సుప్రీంకోర్టు ఆవిర్భవించి 75 ఏళ్లయిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ అభ్యాస్ లా ప్రెప్ తన మొట్టమొదటి కాఫీ టేబుల్ పుస్తకం ది క్రానికల్స్ ఆఫ్ చేంజ్: 75 సుప్రీంకోర్టు జడ్జిమెంట్స్ పుస్తకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. గురువారం ఎర్రమంజిల్ లోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభ్యాస్ ఎడ్యు టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ నరేష్‌రెడ్డి దుబ్బుడు ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 75 సంవత్సరాలలో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన 75 అత్యుత్తమ తీర్పులకు సంబంధించిన వివరాలను బావితరాలకు అందించడానికే పుస్తక రూపంలో తీసుకొచ్చామని తెలిపారు. 9 నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ పుస్తకం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. అందరూ ఇంజనీరింగ్, మెడిసిన్ అంటున్నారు కానీ న్యాయశాస్త్రంలో కూడా ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు.


కూచిపూడి నృత్య ప్రదర్శన

నాద బ్రహ్మోత్సవంలో నృత్య ప్రదర్శన

హైటెక్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): అన్నమాచార్య భావనా వాహిని అన్నమయ్యపురంలో పద్మశ్రీ డాక్టర్ శోభరాజు ఆధ్వర్యంలో 'నాదబ్రహ్మోత్సవ్-2025 జరుగుతోంది. మూడో రోజు గురువారం సాయంత్రం భరత వేద ఆర్ట్స్ అసోసియేషన్‌కు చెందిన డాక్టర్ శ్రీనివాస్ వరప్రసాద్ శిష్య బృందం సూరజ్, మహిక, గాయత్రి, సంతోషి, కీర్తన, రుత్విక, సత్యశ్రీ, లహరి, రుద్రాక్షి, పాటి వివర్ధన్ కృష్ణ సంయుక్తంగా కూచిపూడి నృత్యాలతో అలరించారు. కార్యక్రమానికి స్వామి సాక్షిరూపానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.


కార్యకర్తలతో సమావేశమైన మాగంటి సునీత

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

బంజారాహిల్స్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత అన్నారు. ప్రతీ యేడాది మాదిరిగా బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. గణపతి కాంప్లెక్స్ సమీపంలోని పార్టీ కార్యాలయంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ వేడుకలను విజయవంతం చేసేదిశగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, శుభప్రద పటేల్, సతీష్‌రెడ్డి, వాసుదేవారెడ్డి, సిహెచ్.రాకేష్, ఆశిష్ యాదవ్, ముఖ్య నాయకులు నర్సింగ్ దాస్, సంతోష్ పాల్గొన్నారు.


నవీన్‌యాదవ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న బీజేపీ నాయకుడు సత్యనారాయణయాదవ్

రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి

బంజారాహిల్స్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు వి.నవీన్‌యాదవ్ అన్నారు. షేక్‌పేటకు చెందిన బీజేపీ నాయకుడు సత్యనారాయణయాదవ్ మరికొంతమంది గురువారం కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం నవీన్‌యాదవ్ మాట్లాడుతూ అభివృద్ధి చూస్తున్న ఇతర పార్టీకి చెందిన నాయకులు స్వచ్ఛందంగా వచ్చి కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. పావలా వడ్డీకే రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం, రేషన్‌కార్డులు, సన్నబియ్యం వంటి పథకాలు పేద, మధ్య తరగతి ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించాయన్నారు. జూబ్లీహిల్స్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.


కార్పొరేటర్ బాబాఫసియుద్దీన్‌తో కలిసి సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న బండ్రు శోభారాణి

బస్తీల్లో వసతుల కల్పనకు కృషి

బోరబండ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): బస్తీల్లో కనీస వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర మహిళా అభివృద్ధి సహకార సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి అన్నారు. బోరబండ బలహీనవర్గాల కాలనీ ఆజంనగర్, పెద్దమ్మనగర్ బస్తీల్లో రూ.84 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులను కార్పొరేటర్ ఎం.డి.బాబాఫసియుద్దీన్‌తో కలిసి గురువారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి.అశోక్, రంగానాయక్, ఫెరోజ్, మున్నా, కృష్ణ, లక్ష్మి, మున్నీబేగం, మహబూబ్‌బీ, జీహెచ్ఎంసీ సర్కిల్ -19 డీఈఈ భానుచందర్, జలమండలి మేనేజర్ రాజేందర్ పాల్గొన్నారు.


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

బస్తీల్లో అభివృద్ధి పనులు ప్రారంభం

బోరబండ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రహ్మత్ నగర్ డివిజన్ ఇందిరానగర్, సలీంబాబా నగర్ బస్తీల్లో పలు అభివృద్ధి పనులను కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో బస్తీల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

'తెలుగు సినీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ ఎన్నికలను నిలిపివేయాలి'

పంజాగుట్ట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): తెలుగు సినీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్‌లో తెలంగాణ ఆర్టిస్టులపై దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని, యూనియన్ లెక్కలు తేల్చాలని అడుగుతున్న వారి సభ్యత్వాలను తొలగిస్తున్నారని తెలంగాణ సినిమా వేదిక ప్రతినిధులు ఆరోపించారు. ఈనెల 28న జరగనున్న యూనియన్ ఎన్నికలను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వేదిక గౌరవాధ్యక్షుడు తుమ్మల ప్రవుల్ రామ్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు లారా, ప్రధాన కార్యదర్శి మోహన్ బైరాగి, తెలంగాణ క్రాంతి దళ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్ యాదవ్ తదితరులు మాట్లాడారు. యూనియన్‌లో గతంలో వెయ్యిమంది సభ్యులు ఉండగా, అర్హత లేని 357 మందికి కొత్తగా సభ్యత్వం ఇచ్చారని, ఒక్కొక్కరి నుంచి రూ.30 వేలు తీసుకున్నారని అన్నారు. అవినీతి, అక్రమాలపై అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని వాపోయారు. నకిలీ సభ్యత్వాలను తొలగించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. నకిలీ సభ్యత్వాల ఆధారంగా చిత్రపురి హౌసింగ్ సొసైటీలో ఇచ్చిన ఇళ్లను వెనక్కి తీసుకోవాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో యూనియన్ నాయకులు ఉజ్జయినీ శంకర్, గోవిందరాజు, కస్తూరి శ్రీనివాస్, భద్ర, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబంపై మహిళల ప్రభావం

ఎర్రగడ్డ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రతీ కుటుంబంపై మహిళల ప్రభావం ఉంటోందని ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిత రాయరాల అన్నారు. గురువారం ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రిలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యకరమైన మహిళ సాధికారత-కుటుంబంపై ప్రభావం (స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్) అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి డాక్టర్ వీరభద్రం, వైద్యసిబ్బంది డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్‌ప్రణవిరెడ్డి, డాక్టర్ శృతిఅగ్నిహోత్రి పాల్గొన్నారు.

పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి

అమీర్‌పేట/బేగంపేట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని గురువారం అమీర్‌పేటలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎదుట ఆయన చిత్రపటానికి బీజేపీ మహాకాళి సికింద్రాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు బూర్గుల శ్యామ్‌సుందర్‌గౌడ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా హిందుత్వం విస్తరణ కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కేతినేని సరళ, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు అనంత పవన్‌కుమార్, శ్రీశైలంగౌడ్, నక్క శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. కాగా, మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి కాలనీవాసులతో కలిసి మొక్కలు నాటారు.

బీకేగూడలో సెల్‌ఫోన్ స్నాచింగ్

అమీర్‌పేట,సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న మహిళ చేతిలో ఉన్న సెల్‌ఫోన్‌ను వెనక నుంచి వచ్చిన ఓ గుర్తు తెలియని వ్యక్తి లాక్కొని వెళ్లిపోయాడు. ఈ సంఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీకేగూడ 60 ఫీట్ రోడ్‌లో గురువారం ఉదయం 10-30 గంటలకు జరిగింది. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వెనకాల ఉంటున్న అనిత లింగయ్యనగర్‌లోని ప్రింటింగ్ ప్రెస్‌లో పని చేస్తుంది. రోజూ మాదిరిగానే విధులకు బయలుదేరిన అనిత రోడ్డు పై సెల్‌ఫోన్ మాట్లాడుతూ పోతుండగా వెనక నుంచి వచ్చిన వ్యక్తి సెల్‌ఫోన్ లాక్కొని పారిపోయాడు. సదరు మహిళ కేకలు వేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. వెంటనే ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేసింది.

మద్యం తాగించి ద్విచక్ర వాహనం చోరీ

యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మద్యం షాపు వద్ద మాట కలిపి మద్యం తాగించి సెల్‌ఫోన్, ద్విచక్ర వాహనం చోరీ చేశారు. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 22న ఎల్లారెడ్డిగూడకు చెందిన ఎండీ సాజిద్ పాషా మధురానగర్‌లోని ఎస్ఎల్ వైన్‌షాప్ వద్ద ఆగాడు. గుర్తు తెలియని వ్యక్తి మాటామాట కలిపి మద్యం తాగించి సెల్‌ఫోన్, ద్విచక్ర వాహనాన్ని ఎత్తుకెళ్లాడని సాజిద్ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

జీహెచ్‌ఎంసీ న్యాక్ ఇంజనీర్‌కు ఓయూ డాక్టరేట్


భూక్య ప్రకాశ్

బౌద్ధనగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న న్యాక్ ఇంజనీర్ భూక్య ప్రకాశ్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ లభించింది. ఓయూ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ ఎంవీ కృష్ణారావు పర్యవేక్షణలో ఫైబర్ రీ-ఇన్ఫోర్స్‌డ్ జియోపాలిమర్ కాంక్రీట్ అనే అంశంపై పరిశోధన చేశారు. డాక్టరేట్ పొందిన ప్రకాశ్‌ను జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్, ఉపకమిషనర్ ఆంజనేయులు, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ పావని, సీపీ శ్రీనివాస్‌తో పాటు పలువురు అధికారులు అభినందించారు. డాక్టరేట్‌ను తన తల్లిదండ్రులకు అంకితం చేస్తున్నట్లు భూక్య ప్రకాశ్ తెలిపారు.


లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసీఆర్‌దే

● ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

బౌద్ధనగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ అన్నారు. గురువారం జీహెచ్‌ఎంసీ బౌద్ధనగర్ కమ్యూనిటీ హాల్‌లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కార్పొరేటర్లు కంది శైలజ, సామల హేమ, సునీత, ప్రసన్నలక్ష్మితో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలు భారంగా కాకుండా కల్యాణలక్ష్మి, షాదీముబర్ పథకాలను అందించిన ఘనత కేసీఆర్‌దేనని కొనియాడారు. ముషీరాబాద్ మండలానికి చెందిన సుమారు 77మంది, మారేడుపల్లి మండలానికి చెందిన 67మంది లబ్ధిదారులకు సుమారు రూ.1.44కోట్ల విలువల చేసే చెక్కులను అందించామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్లు చందన, రాజునాయక్, మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, నాయకులు రామచందర్, సాయి, రాజుసుందరం, సునీల్‌ముదిరాజ్, బాబురావు, రవీంద్రసాగర్ తదితరులు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరం

బౌద్ధనగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మహ్మద్‌గూడ రెడ్‌క్రాస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డా.ఎలిజిబెత్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యశిబిరంలో పాల్గొన్న మహిళలకు జనరల్ వైద్యపరీక్షలు, పెడియాట్రిక్, ఈఎన్‌టీ, డెంటల్, డెర్మా, గైనాకాలజీ, సైకియాట్రీ, డెంటల్ పరీక్షలను నిర్వహించారు. సుమారు 320మంది మహిళలు, పిల్లలు పాల్గొని వివిధ వైద్యపరీక్షలను చేయించుకున్నారు. వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా.శ్రీకాంత్, వైద్యులు ఫిరోదోస్, సాయిసిరి, రాకేష్, శ్రీచరణ్, మీనాక్షి, హర్ష, సాయికృతి, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.


న్యాయదీక్షలో అభివాదం చేస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య, మాజీ ఎంపీ హనుమంతరావు, జస్టిస్ చంద్రకుమార్, న్యాయవాదులు

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

కవాడిగూడ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, న్యాయవాదులకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను వెంటనే అందజేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో తెలంగాణ జూనియర్ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ ఆధ్వర్యంలో న్యాయదీక్ష నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, జస్టిస్ చంద్రకుమార్‌లు హాజరై దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జూనియర్ న్యాయవాదులకు ప్రతినెలా 15వేల స్టైఫండ్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హనుమంతరావు హామీనిచ్చారు. అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వం స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నాయకులు వేముల రామకృష్ణ, బీసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, న్యాయవాదులు తులసి రామ్, గిరీష్, శ్యామ్, సూర్య, సురేష్‌కుమార్, మహేంద్, నరేష్, నవీన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలి

● డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్


ఇన్‌చార్జి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న శంకర్

అడ్డగుట్ట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రతి నెల చివరి వారంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జాతీయ కార్యదర్శి శంకర్ అధికారులను కోరారు. ఈ మేరకు గురువారం బహుజన సమాజ్ పార్టీ సికింద్రాబాద్ అధ్యక్షుడు జోగు ఈశ్వర్‌తో కలిసి మారేడుపల్లి ఇన్‌చార్జి తహశీల్దార్ రాజునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ, రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.


వాకథాన్‌ను ప్రారంభిస్తున్న రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ

రైల్వే క్రీడా ప్రాంగణంలో వాకథాన్

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌లోని రైల్వే క్రీడా ప్రాంగణంలో 'స్వచ్ఛతా హి సేవా' ప్రచారంలో భాగంగా గురువారం ఉదయం స్వచ్ఛతా వాకథాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వాకథాన్‌ను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ప్రారంభించారు. "ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాథ్" పేరిట శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జీఎం మాట్లాడుతూ స్వచ్ఛత ప్రచారంలో భాగంగా జోన్ వ్యాప్తంగా రైల్వే స్టేషన్లు, రైళ్లు, ఆస్పత్రులు, నివాస కాలనీల్లో పలు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సిబ్బంది తమ కుటుంబాలను స్వచ్ఛ భారత్ మిషన్‌లో పాల్గొనేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. రైల్వే బోర్డు అదనపు సభ్యుడు రాజేష్ అగర్వాల్ మాట్లాడుతూ, ప్రతీరోజూ కనీసం 20 నిమిషాల పాటు పరిశుభ్రత కోసం అంకితం చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్యప్రకాష్, హైదరాబాద్ డీఆర్‌ఎం సంతోష్ కుమార్‌వర్మ, క్రీడా సిబ్బంది, స్కౌట్స్ అండ్ గైడ్స్, రైల్వే పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి దేవాలయంలో అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు


కాత్యాయని దేవి అలంకరణలో కనకదుర్గ అమ్మవారు


కనకదుర్గ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు


తుకారాంగేట్: అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న మహిళలు, చిన్నారులు

దుర్గమ్మా.. కరుణించు

కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు


మహాకాళి ఆలయ ప్రాంగణంలో నృత్య ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులు


వైష్ణవిదేవి అలంకరణలో మేడిబావి ముత్యాలమ్మ అమ్మవారు


కళాసీగూడలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో లలితా దేవి అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మవారు

బౌద్ధనగర్/ అడ్డగుట్ట/ సికింద్రాబాద్/ రాంగోపాల్‌పేట్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం పలు ఆలయాలు, మండపాలు భక్తులతో కిటకిటలాడాయి. బౌద్ధనగర్‌లోని కనకదుర్గ ఆలయంలో అమ్మవారు కాత్యాయని దేవి అలంకరణలో, మేడిబావి ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయంలో అమ్మవారు వైష్ణవి దేవి, కళాసీగూడలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు లలితాదేవి అలంకరణలో అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ పరికిబండి కళాప్రకాశ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అడ్డగుట్ట డివిజన్ తుకారాంగేట్‌లోని జైదుర్గా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. మహాకాళి ఆలయ ప్రాంగణంలో నటరాజా కూచిపూడి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో చిన్నారులు కూచిపూడి నృత్యం చేసి అబ్బురపరిచారు. కార్యక్రమంలో కనకదుర్గ ఆలయ చైర్మన్ ధరణీధర్, జైదుర్గా యూత్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.


బోయినపల్లి: దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

దుర్గామాత ఆశీస్సులతో అందరూ బాగుండాలి

బోయినపల్లి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): దుర్గామాత ఆశీస్సులతో కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం, ఐశ్వర్యం సిద్ధించాలని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం బోయినపల్లి పోలీస్‌స్టేషన్ వద్ద ఆర్టీజీ దుర్గామాత మండపంలో అమ్మవారిని ఎమ్మెల్యే శ్రీగణేష్, స్థానిక నాయకుడు మూపిడి మధుకర్‌తో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీంకుగౌడ్ వారిని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఇళ్ల పట్టాల పంపిణీ సాఫీగా జరిగేలా చూడాలి

● కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్


ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే శ్రీగణేష్

సికింద్రాబాద్/ మారేడుపల్లి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రసూల్‌పురాలో ఈ నెల 27న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని సాఫీగా, సమర్థవంతంగా జరిగేలా చూడాలని అధికారులను స్థానిక కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆదేశించారు. రసూల్‌పురాలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంపై గురువారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో శ్రీగణేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రసూల్‌పురా నారాయణ జోపిడిలో 288, సిల్వర్ కంపౌండ్‌లో 40 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ చేయనున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొంటారని ఎమ్మెల్యే చెప్పారు. సభా ప్రాంగణం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు అధికారులతో కలిసి రసూల్‌పురాలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. సభా ప్రాంగణం, ఇతర ఏర్పాట్లపై అధికారులకు ఎమ్మెల్యే సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ సాయిరాం, తహసీల్దార్లు పాండు నాయక్, భిక్షపతి, హౌజింగ్ ఎస్‌ఈ కృష్ణారావు, ఈఈ రవీందర్, డీఈ సంధ్య, ఏఈ మహేష్, పోలీసు ఉన్నతాధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్య క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

మారేడుపల్లి: ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఆరోగ్య క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ సూచించారు. స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పికెట్‌లోని కంటోన్మెంట్ ఆస్పత్రిలో గురువారం హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. హెల్త్ క్యాంపును ఎమ్మెల్యే శ్రీగణేష్ సందర్శించి మాట్లాడారు. మహిళల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. అనంతరం ప్రసూతి మహిళలకు అందిస్తున్న సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ విశాల్‌రాజ్, నాయకులు సత్యనారాయణ, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

సత్ఫలితాలిస్తున్న 'ఆపరేషన్ అమానత్'

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రైలులో ప్రయాణికులు పోగొట్టుకున్న వస్తువులు, ఆభరణాలను తిరిగి వారికి అప్పగించేందుకు చేపట్టిన ఆపరేషన్ అమానత్ సత్ఫలితాలనిస్తోందని దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ ఆలకుంట నవీన్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ, రైళ్లలో ప్రయాణం చేసే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ ఏడాదిలో రూ.1.8కోట్ల విలువ చేసే వస్తువులను ప్రయాణికులకు అప్పగించామన్నారు. రైలులో ప్రయాణం చేసే సమయంలో ఏమైనా అపాయం వస్తే వెంటనే 139కు కాల్ చేసి సమాచారం అందించాలని నవీన్‌కుమార్ కోరారు.

ఘనంగా ఆర్‌పీఎఫ్ దినోత్సవం


మొక్కలు నాటుతున్న ఆర్పీఎఫ్ సీఐ సరస్వత్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌లోని రైల్వే అధికారుల కార్యాలయంలో రైల్వే రక్షణ దళం(ఆర్‌పీఎఫ్) వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను అధికారులు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆర్పీఎఫ్ సీఐ సరస్వత్ మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సీఐ సూచించారు. అదే విధంగా ఆర్పీఎఫ్ కార్యాలయం వద్ద ఎస్ఐ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్పీఎఫ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

తార్నాక, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): హెల్ప్‌ఏజ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం తార్నాకలోని మర్రి క్రిష్ణారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అడ్వాంటేజ్ 60 అనే నినాదంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు వక్తలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, వయో వృద్ధులు కుటుంబానికి అలాగే సమాజానికి భారం కారని, వారి శక్తి సామర్థ్యాలు ఏ మాత్రం తీసివేయబడినవి కాదని హితవు పలికారు. భారతదేశం అన్ని రంగాల్లో ముందుండడంలో వృద్ధుల భాగస్వామ్యం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్ప్‌ఏజ్ ఇండియా తెలుగు రాష్ట్రాల హెడ్ యతేంద్రయాదవ్, డా. సత్యనారాయణ, కొండ నిర్మల, సునందమ్మ, పార్థసారథి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు నెలల్లో ఆహ్లాదకరంగా రామన్నకుంట చెరువు

● కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్


రామన్నకుంట చెరువు వద్ద మొక్కలు నాటుతున్న సీఈఓ మధుకర్ నాయక్, ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి తదితరులు

బోయినపల్లి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రామన్నకుంట చెరువును రాబోయే ఆరు నెలల్లో రూ.6కోట్లతో ఆహ్లాదకరంగా అభివృద్ధి చేయనున్నట్లు కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో రామన్నకుంట చెరువు వద్ద గురువారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్‌నాయక్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదలు పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్‌నాయక్ మాట్లాడుతూ, రామన్నకుంట చెరువు వద్ద ప్రజల సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్, యోగా షెడ్లు, టాయిలెట్స్, మంచినీటి సదుపాయం, బెంచీలు, మినీపార్కు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆర్మీ అధికారుల నుంచి ఎన్‌ఓసీ రాగానే రూ.6 కోట్లతో చెరువు వద్ద పనులు ప్రారంభిస్తామన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బందిని ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ ఆశీష్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్, బోర్డు ఆరవ వార్డు మాజీ సభ్యులు పాండు యాదవ్, హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్, బీజేపీ రాష్ట్ర నాయకుడు మల్లికార్జున్, నాయకులు ప్రతీక్‌జైన్, అజయ్ గౌడ్, స్వరూపరాణి, గోపాల్‌గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి: ఎమ్మెల్యే

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి సూచించారు. రామన్నకుంట చెరువు వద్ద లక్ష్మాపూర్ ఎంపీటీసీ నాగరాజు, మూడు చింతపల్లి మాజీ సర్పంచ్ జాము రవిలతో ఎమ్మెల్యే మొక్కలు నాటించారు. ఎమ్మెల్యే వెంట ఆరో వార్డు బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్, నాయకులు యాదగిరి తదితరులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మారేడుపల్లి: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మద మల్లికార్జున్ అన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రసన్నాంజనేయస్వామి ఆలయ సమీపంలో మొక్కలు నాటారు.

● గాంధీలో బతుకమ్మ వేడుకలు


గాంధీ ఆస్పత్రిలో గురువారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వాణి ఆధ్వర్యంలో మహిళా వైద్యులు, ఉద్యోగులు సిబ్బంది బతుకమ్మ ఆట ఆడిపాడారు.

– అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి

మహోన్నత వ్యక్తి దీన్‌దయాళ్ ఉపాధ్యాయ

● బీజేపీ నాయకులు


వారాసిగూడలో పండిట్ దీనదయాళ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నేత రవిప్రసాద్‌గౌడ్

బౌద్ధనగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సమాజంలో చిట్టచివరి వ్యక్తికి కూడా స్వాతంత్ర్య ఫలాలు అందాలని, అందుకోసం నిరంతరం పరితపించిన మహోన్నత వ్యక్తి పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని బీజేపీ మహాకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సారంగపాణి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవిప్రసాద్‌గౌడ్ అన్నారు. గురువారం సీతాఫల్‌మండి అంబేడ్కర్ విగ్రహం వద్ద, వారాసిగూడలో పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను వేర్వేరుగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన వారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చెట్లను నాటారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సారంగపాణి, రవిప్రసాద్‌గౌడ్‌లు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బీజేపీ బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు సాయిప్రసాద్‌గౌడ్, హరి, రమేష్, రాజేశ్వరరావు, శ్యామ్, నరేష్, మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్, నాయకులు సాయిదత్తు, చైతన్యకుమార్, నాగరాజు, అశోక్, సత్యనారాయణ, నీలేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


దీన్‌దయాళ్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దిశ కమిటీ సభ్యురాలు శారదామల్లేష్

అడ్డగుట్ట: అడ్డగుట్టలో పండిట్ దీన్‌దయాళ్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షురాలు గాజుల సౌందర్య పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పండిట్ దీన్‌దయాల్ అంత్యోదయ సిద్ధాంతాన్ని ప్రధాని మోదీ అమలు చేస్తున్నారని సౌందర్య అన్నారు. బీజేపీ అడ్డగుట్ట డివిజన్ ప్రధాన కార్యదర్శి సాయన్న, కృష్ణ, కళావతి, వసంత, లక్ష్మి, సాయిబాబా, శివలింగం, రమేష్, రాజశేఖర్, హంసరాజు, లక్ష్మణ్, నందు, సాయి, శ్రీధర్, నాగరాజు పాల్గొన్నారు.

చిలకలగూడ: మెట్టుగూడ డివిజన్ మైలార్‌గడ్డలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దిశ కమిటీ సభ్యురాలు శారదామల్లేష్ పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఆదర్శ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

● ఎస్పీని కలిసిన జంపన ప్రతాప్


జీహెచ్‌ఎంసీ విజిలెన్స్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నరసింహారెడ్డిని గురువారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, జయల క్సీగార్డెన్స్ అధినేత సామల రాఘవరెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు.

– సికింద్రాబాద్, ఆంధ్రజ్యోతి